

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా
# వై.ఎస్.ఆర్. నవోదయం
# వై.ఎస్.ఆర్. జగనన్న బడుగు వికాసం



## వై.ఎస్.ఆర్ మత్స్యకార భరోసా

సముద్రంలో మరపడవలు మరియు తెప్పలపై చేపలు పట్టే మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంచుటకు
వై.ఎస్ ఆర్. మత్స్యకార భరోసా ద్వారా వేట నిషేధ సమయంలో సంవత్సరానికి రూ. 10,000/- ఆర్థిక సహాయం.

**అర్హతలు :**

- మర్చెంట్ షిప్పింగ్ చట్టం 1958 క్రింద రిజిస్టర్డ్ కాబడిన మెకనైజ్డ్,మోటరైజ్డ్ మరియు ట్రెడిషనల్ / నాన్ - మోటరైజ్డ్ ఫిషింగ్ క్రాఫ్ట్స్ కు మరియు APMFR చట్టం, 1995 కింద లబ్ధిదారుల ఎంపిక, సమయానికి చెల్లుబాటు అయ్యే ఫిషింగ్ లైసెన్స్ కలిగి ఉన్న బోట్లలో పనిచేయు సిబ్బందికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
- 18 మీటర్ల OAL (మొత్తం పొడవు) కంటే ఎక్కువ ఉన్న యాంత్రిక పడవలు, గరిష్ఠ సిబ్బంది 10 (పది) (పడవ యజమాని మినహా),18 మీటర్ల OAL వరకు ఉన్న పడవలకు, గరిష్ఠంగా 8 (ఎనిమిది) (బోట్ యజమాని మినహాయించి), మోటరైజ్డ్ క్రాఫ్ట్ కోసం, గరిష్ఠంగా 6 (ఆరు) (పడవ యజమానితో సహా) మరియు నాన్-మోటరైజ్డ్‌కు గరిష్ఠంగా 3 మంది సభ్యులు (పడవ యజమానితో సహా) ఉపశమనం చెల్లింపు కోసం అనుమతించబడతారు.
- AP నమోదు చేయబడిన అర్హత గల మెరైన్ ఫిషింగ్ బోట్లకు ఈ క్రింది ప్రమాణాలను అనుసరించిన మత్స్యకారులకు YSR మత్స్యకార వేట నిషేధ ఉపశమనాన్ని విస్తరించడం జరుగుతుంది.
- లబ్ధిదారులు వయస్సు 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న వారు ఈ ప్రయోజనం పొందుటకు అర్హులు.
- బియ్యం కార్డు యూనిట్ గా పరిగణించి, కుటుంబములోని ఒక వ్యక్తికి మాత్రమే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.
- సముద్రపు వేట చేయుటకు అనుగుణంగా ప్రతి బోటుకి సముద్ర యాత్రానుకూల పరిస్థితులు (Seaworthiness) మరియు తీర బద్రత మార్గదర్శకాల ప్రకారం తప్పని సరిగా రంగు కోడ్ కలిగినవి మాత్రమే అర్హత పొందగలవు. AP MFR act క్రింద జరిమానా విధించబడిన షిప్పింగ్ బోట్లు వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా క్రింద ప్రయోజనాలు చెల్లింపునకు అర్హులు కాదు.

## వై.ఎస్.ఆర్ నవోదయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) అవసరాలను వారి బ్యాంకు రుణాలను పునర్నిర్మించడం ద్వారా ఆర్థిక ఉపశమనం కల్పించడమే వై.ఎస్.ఆర్ నవోదయం లక్ష్యం.

**ప్రయోజనాలు**

- సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు & తోడ్పాటు నందించడానికి, మొదటి చర్యగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "వై.ఎస్.ఆర్. నవోదయం" పథకం నీడన వాటి యొక్క ఏక కాల ఋణాల పునర్నిర్మాణాల (One Time Restructuring) అమలును పర్యవేక్షించుటకు, సహకరించుటకు, నిర్ణయించడం జరిగింది.
- 31-3-2020 నాటికి అర్హత ఉన్న అన్ని సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా పరిశ్రమల ఖాతాలను ఏక కాల ఋణాల పునర్నిర్మాణం కొరకు ఒక నూతన అవకాశాల వాతావరణాన్ని "వై.ఎస్.ఆర్. నవోదయం" సృష్టించింది.
- ఏక కాల ఋణాల పునర్నిర్మాణం (OTR) కింద బ్యాంకులు చేపట్టిన కేసులకు, సాంకేతిక ఆర్థిక వ్యవహార్యత (Techno Economic Viability = TEV Report) నివేదికలు తయారు చేసిన ఆడిటర్ల రుసుమును రూ. 2.00 లక్షలు మించకుండా 50%ను తిరిగి చెల్లించడానికి ప్రభుత్వము నిర్ణయించింది.

**అర్హతలు :**

- రాష్ట్రంలోని శాశ్వత నివాసితులు ఈ పథకానికి మాత్రమే ధరఖాస్తు చేసుకోవచ్చు.
- ఈ పథకం యొక్క ప్రయోజనాల కోసం బార్బర్స్, టైలర్స్, వీవర్స్ కూడా ఎంఎస్ఎంఇ కార్మికులుగా ఉన్నారు.
- ధరఖాస్తుదారులు తప్పనిసరిగా దారిద్ర్యరేఖ దిగువ వర్గానికి చెందినవారు (బిపిఎల్)
- దరఖాస్తుదారుడు క్రియాశీల బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి
- గరిష్టంగా 25 కోట్ల రూపాయల వరకు రుణాల తీసుకున్న ఎంఎస్ఎంఇలకు వై.ఎస్.ఆర్ నవోదయం పథకం వర్తిస్తుంది.

## వై.ఎస్.ఆర్ జగనన్న బడుగు వికాసం

ఎస్సీ,ఎస్టీలు కేవలం శ్రామికులుగా మాత్రమే మిగిలిపోయే కాలం పోయిందని,వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.
ఎస్సీ,ఎస్టీలను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చెపడుతున్నామని, ఇందులో భాగంగా ఎస్సీలకు, 16.2 శాతం/ఎస్టీలకు 6 శాతం మేర ఇండస్ట్రీయల్ పార్కుల్లో భూములు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.
ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తల కోసం ప్రభుత్వం 2020-23 ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది.
ఈ నేపథ్యంలో "జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం" పేరిట రూపొందించిన సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**1902**
సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదుల కొరకు టోల్-ఫ్రీ నెంబర్








**గ్రామ వాలంటీర్లు / వార్డు వాలంటీర్లు & గ్రామ సచివాలయాలు/ వార్డు సచివాలయాల శాఖ**